# నవభూమి హైదరాబాద్

5 జూన్,2025 గురువారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# కవితపై కేసీఆర్ గుస్సా!

- పార్టీ పట్ల ధిక్కారస్వరం వినిపిస్తున్న కవితపై కేసీఆర్ గుస్సా
- రాయభారులను పంపినా ససేమిరా అన్న కవిత
- పార్టీ అధిష్టానానికి చెప్పకుండానే కవిత కార్యక్రమాలు
- జాగృతి పేరిట కవిత కార్యక్రమాలకు హాజరుకాని బీఆర్ఎస్ నేతలు
- కవితపై చర్యలు తీసుకోవాలా..షోకాజుతో వదిలిపెట్టాలా...
- పార్టీ అగ్రనేతలతో సమాలోచన చేస్తున్న కేసీఆర్

హైదరాబాద్-నవభూమిబ్యూరో




బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన కూతురు విషయంలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారా? కేసీఆరే తనకు ఏకైక నాయకుడని కవిత అంటున్నా.. గులాబీ బాస్ నుంచి ఆమెకు పిలుపు రాకపోవడానికి కారణం అదేనా? అంటే విశ్వసనీయ సమాచారం ప్రకారం అవుననే సమాధానమే వస్తోంది. గత కొద్దిరోజులుగా కవిత వ్యవహరిస్తున్న తీరు పట్ల కేసీఆర్ కోపంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఓవైపు తాను రాసిన లేఖను లీక్ చేసిన వారెవరో తేల్చాలని కవిత కోరుతున్నా, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టినా.. ఆయన మాత్రం ఈ పరిణామాలను ఒక కొలిక్కి తెచ్చే ఆలోచనలో లేరని అంటున్నారు. "కేసీఆర్‌కు ఎవరి మీదనైనా కోపం వస్తే ఇక అంతే. కలిసేది ఉండదు. ఇప్పుడు కవిత విషయంలోనూ ఆయన కోపంగానే ఉన్నారు, అందుకే ఆమెను పిలిచి మాట్లాడలేదు" అని బీఆర్ఎస్ నేత ఒకరు అన్నారు. వాస్తవానికి కవిత లేఖ బహిర్గతమై పది రోజులైంది. తొలి రెండు, మూడు రోజుల్లో కేసీఆర్ దీనిపై ఏమైనా స్పందిస్తారా? లేదంటే ఆమెను ఫామ్‌హౌసకు పిలిచి మాట్లాడతారా? అన్న చర్చ జరిగింది. కవిత కూడా తండ్రి నుంచి పిలుపొస్తే వెళ్దామనే ఉద్దేశంతో ఉన్నారని అప్పట్లో జాగృతి వర్గాలు పేర్కొన్నాయి. కానీ, కొన్ని విషయాలను ఆమె బహిరంగంగా లేవనెత్తడంతో ఆమెను పిలిచేందుకు కేసీఆర్ ప్రస్తుతానికి సానుకూలంగా లేరని అంటున్నారు. మరోవైపు ఎంపీ దామోదర్‌రావు, లీగల్ సెల్ అధ్యక్షుడు గండ్ర మోహన్‌రావు.. కవిత నివాసానికి వెళ్లి ఆమెతో చర్చలు జరపగా.. ఎందుకెళ్లారని వారిలో ఒకరిని కేసీఆర్ ప్రశ్నించినట్లు తెలిసింది. అంటే.. వారంతట వారే చొరవ తీసుకుని వెళ్లారు తప్ప.. కేసీఆర్ పంపలేదని సమాచారం.

**ఎవరేం చెప్పినా స్పందించని కేసీఆర్!**

కవిత విషయాన్ని తన వద్ద ఎవరైనా ప్రస్తావించినా, ఏం చెప్పినా వినడం తప్ప.. దానిపై కేసీఆర్ ఏమీ స్పందించడం లేదని పార్టీ నేతలు చెబుతున్నారు. తన నాయకత్వాన్ని కవిత సమర్థిస్తున్నా.. పార్టీ, కుటుంబ వ్యవహారాలను బహిర్గతం చేశారనే అసంతృప్తితో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె విషయంలో పార్టీ నేతలెవరూ మాట్లాడొద్దని కూడా కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. జాగృతి వేదికగా కవిత నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కూడా బీఆర్ఎస్ క్యాడర్ వెళ్లకుండా పార్టీ అంతర్గత ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. బుధవారం ఇందిరాపార్కు వద్ద జరిగిన నిరసన కార్యక్రమానికి పార్టీ కింది స్థాయి కార్యకర్తలు కూడా ఎవరూ వెళ్లలేదు. తెలంగాణ జాగృతి మద్దతుదారులు మాత్రమే అందులో పాల్గొన్నారు. జాగృతి జెండాలు మాత్రమే కనిపించాయి. గతంలో పలు సందర్భాల్లో జాగృతి తరపున కవిత కార్యక్రమాలు చేపట్టినప్పుడు పార్టీ కార్యకర్తలు కూడా కొందరు హాజరయ్యేవారు. ఆ కార్యక్రమం పార్టీకి చెందినదిగానే భావించేవారు. కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ వేరు, జాగృతి వేరు అన్న భావన నెలకొందని రెండు వర్గాలూ అంటున్నాయి.

**కవిత అడుగులు ఎటువైపు?**

కవిత తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి ప్రస్తుతానికి తెలంగాణ జాగృతి ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయంతోనే ఉన్నారని సమాచారం. తండ్రి నుంచి పిలుపు వచ్చినా, రాకున్నా.. తన పని తాను జాగృతి ద్వారా చేసుకుపోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తన కార్యక్రమాల్లో జాగృతి జెండాలు, బ్యానర్లు తప్ప.. బీఆర్ఎసకు సంబంధించినవి ఎక్కడా లేకుండా చూసుకుంటున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలతోనే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరూ హాజరు కాకపోయినా.. కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోగలిగామని జాగృతి నేతలు అన్నారు. దీనిని బట్టి చూస్తే బీఆర్ఎసలో స్పష్టమైన విభజన వచ్చినట్లు కనిపిస్తోంది. కవిత సాంకేతికంగా గులాబీ పార్టీలో కొనసాగుతున్నా.. వ్యవహారాలు మాత్రం ఎవరికివారే యమునా తీరే అన్న రీతిలోనే నడుస్తున్నాయి. ఏదైనా ఒక కీలక పరిణామం జరిగే వరకు పరిస్థితి ఇదే రీతిలో ఉండే అవకాశాలున్నాయి.


వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో **2**

సమీక్షించిన ముఖ్యమంత్రి


## నవభూమి వార్తకు స్పందన

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

- గాజులరామరంలో రూ.100కోట్ల ప్రభుత్వమాయం శీర్షికతో నవభూమి ప్రతికలో ప్రచురితమైన వార్త
- స్పందించిన రెవెన్యూ అధికారులు..అక్రమ నిర్మాణాల కూల్చివేత
- కాంగ్రెస్ నాయకుల అండదండలతో చక్రం తిప్పుతున్న తాపీ మేస్త్రీ,భూ బకాసురుడిపై భూకబ్జాకేసు నమోదు చేయాలి: బిజెపి నాయకులు జై శంకర్




**కుత్బుల్లాపూర్ - జూన్ 4:**(నవభూమి ప్రతినిధి) గాజులు రామాపురం పరిధిలోని సర్వే నెంబర్ 307లో ఆరుఏకరాలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు బుధవారం సిబ్బంది తో కూల్చి వేశారు.భూబకాసురైనా రెవెన్యూ అధికారులు తుతుమంత్రగా కూల్చివేతలు చేసి, చేతులు దులుపుకున్నారు.ఆంజనేయులు అనే తాపీ మేస్త్రీ భూబకాసురులైనా రాజు,రాజేందర్ తో ప్రభుత్వం భూమిలో ప్లాటు చేసి, , రు 15లక్షలకు విక్రయిస్తున్న విషయం తెలిసిందే.తాఫీ మేస్త్రి ఆంజనేయులు కాంగ్రెస్ నాయకుల అండదండలతో విలువైన ప్రభుత్వ కబ్జా చేయించి అక్రమ నిర్మాణాలను చేపట్టి, లక్షల్లో వసూలు చేస్తు, కాంగ్రెస్ నాయకుల జేబులు నింపుతు,అటు, రెవెన్యూ అధికారులకు లక్షల్లో ముడుపులు గుట్టుచప్పుడు కాకుండా అప్పజెప్పి తు , రాజ్యమేలుతున్నాలని సర్వతా విమర్శలు వస్తున్నాయి. భూకబ్జా డాన్ ఆంజనేయులుపై చర్యలు తీసుకోవాలనీ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నారు.గాజులరామరంలోని వేలకోట్ల రూపాయలభూములను కాపాడాలి నీ బిజెపి నాయకులు కోరారు.










# తెలంగాణ నేతన్నకు భరోసా



**హైదరాబాద్ -నవభూమి:** పథకం మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం బడ్జెట్‌లో 48.00 కోట్లు కేటాయించిన ప్రభుత్వం - మంత్రి తుమ్మల సంవత్సరానికి రెండు విడతలుగా నేత అనుబంధ కార్మికులకు అందనున్న వేతన ప్రోత్సాహకం - మంత్రి తుమ్మల 40,000 మంది చేనేత అనుబంధ కార్మికులు లబ్ధి - మంత్రి తుమ్మల తెలంగాణ చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్ - మంత్రి తుమ్మల నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఈ నెల 2న జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రి తెలియజేశారు. ఈ పథకం నేత అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ అక్టోబర్ నుండి మార్చి) నేత కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రి తెలిపారు.

## ఉద్యమకోటాలో అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

### జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 4:** తెలంగాణ ఉద్యమకారుడు, కష్ట కాలంలో కాంగ్రేస్ పార్టీకి అండగా ఉన్నవాడు అద్దంకి దయాకర్ కు మంత్రిపదవి ఇవ్వాల్సిందే మండలి నుండీ కూడా ఒక్క మంత్రి లేకపోవడం కాంగ్రేస్ ప్రభుత్వానికి అండగా నిలబడే అద్దంకి కి ఇవ్వడం ఎంతో అవసరం 30 ఏళ్ళుగా రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న సామాజిక ఉద్యమనేత అద్దంకి దయాకర్ అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే వ్యక్తి దళిత కోణంలో కాదు ఉద్యమకోటాలో అద్దంకి దయాకర్ కు మంత్రి పదవి ఇచ్చి ఉద్యమకారుల గౌరవాన్ని నిలబెట్టాలి సిద్దిపేట జిల్లా చేర్యాలలో మాలమహానాడు నేతలతో ప్రెస్ మీట్ ఈకార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ,ఎడ్ల భాస్కర్, చింతల విజయ్, భైరి హరి, శ్రీరాం వెంకటేష్, నాగయ్య, నర్సింహా, నీరటి రాజలింగం, కనకయ్య, మహేష్, కిషన్,చందు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కుమారుడి వివాహ పత్రికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అందజేసిన అక్కినేని నాగార్జున



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 4:** తన చిన్న కుమారుడు అక్కినేని అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కు అందిస్తున్న సినీ నటుడు అక్కినేని నాగార్జున.

## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో 2 మంత్రి పదవులు మాలలకు కేటాయించాలి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 4:** మాల విద్యార్థి సంఘాల డిమాండ్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వాలని మాల విద్యార్థి నాయకులు అరుణ్ కుమార్ , రెన్నయ్య డిమాండ్ చేశారు. వివేక్ వెంకట స్వామి తెలంగాణ ఉద్యమకారుడని అన్నారు. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు పెట్టడానికి అందరిని ఒకే తాటిపైకి తీసుకువచ్చిన ఘనత వివేక్ వెంకటస్వామికి దక్కుతుందని అన్నారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో పెట్టాలని వివేక్ దీక్ష చేశారని అన్నారు. కాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నారని చెప్పారు. మహాత్మా జ్యోతి భాపూలే, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోతున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే వివేక్ అని వారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల నుంచి పూర్తి స్థాయి మద్దత్తు వివేక్ కు ఉందని, అదే విధంగా డా"చిక్కుడు వంశీ కృష్ణ ఎన్నో ఎడ్లు గా కాంగ్రెస్ పార్టీ కి పేద ప్రజలకు సి బి ఎం ట్రస్ట్ ద్వారా సేవ చేస్తున్నారు వారిని మంత్రి పదవి ఇవ్వాలని విద్యార్థులు అన్నారు..... ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మాలల మాల పాత్ర ఎంతో ఉందని... తెలియచేసారు... ఈ కార్యక్రమంలో మాల విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అరుణ్ కుమార్ రేన్నయ్య , సంతోష్ , నర్సింహా, సురేష్ హర్ష,మహేష్,శివ,తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో

# సమీక్షించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 4:** మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించిన సీఎం ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిని అడిగి తెలుసుకున్న సీఎం హార్వెస్టింగ్ వెల్స్ లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపులతో బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి వాతావరణ శాఖ సూచనలను అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్న సీఎం వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన సీఎం అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించిన సీఎం సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించిన సీఎం ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీఎం డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించిన ముఖ్యమంత్రి కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### కూకట్‌పల్లి ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్





**కూకట్‌పల్లి, జూన్ 04, -నవభూమి:** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ లోని ఈనాడు ఆఫీస్ దగ్గర గల శ్రీ పోచమ్మ ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీ పోచమ్మ , శ్రీ ఎల్లమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్లకు కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, అయూరారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్ .నాగేంద్ర, కొల్లా శంకర్, పండుగ సూర్య, కలిగినిడి ప్రసాద్, పోలె బోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు ఆలయ కమిటీ సభ్యులు జిల్ల జీత్ రావు,జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్, జిల్ల గోపాల్, జిల్ల మధు తదితరులు పాల్గొన్నారు

## మాధవరం రంగారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**కూకట్‌పల్లి, జూన్ 4, -నవభూమి:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ ఎయిర్‌పోర్టులో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కార్పొరేటర్ మాధవరం రోజాతో కలిశారు. కాగా తన జన్మదినం సందర్భంగా మాధవరం రంగారావు కు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కలిసి ప్రయాణం చేశారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రవాసాంధ్రుల అభిప్రాయాలు వంటి విషయాలపై చర్చించినట్లు రంగారావు తెలిపారు

## మలబార్ గోల్డ్, డైమండ్స్‌షాప్‌ను పునః ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జూన్ 4,-నవభూమి:** డాక్టర్ ఎఎస్ రావు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మల్బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శిరీష సోమశేఖర్ రెడ్డి లతో కలసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ వై.నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62),కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి.శ్వేత (21) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వై.నర్సమ్మ, బింగి ఆంజనేయులు, సి.శ్వేతలకు 6.10 లక్షల రూపాయలను మంజూరు చేయించి బాధితులకు ఎమ్మెల్యే ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై.పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి యూరియా

- కేటాయింపుల మేరకు రాష్ట్రానికి రాని యూరియా
- సింహభాగం ఇంపోర్టెడ్ యూరియా కేటాయింపులతో సమస్య



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 4:**ఈ వానాకాలం పంటల సాగుకు రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం కేటాయించి, నెలవారీ సరఫరా ప్రణాళికను రాష్ట్రానికి పంపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీజన్ ఆరంభానికి ముందే 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వ ఉంచుకొని, పంటకాలంలో డిమాండ్ కు తగ్గట్లుగా (ఒకవేళ వచ్చినా రాకపోయినా) సరఫరాకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పంటకాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా నిరవధికంగా సాగించేందుకు తెలంగాణ మార్క్ఫెడ్ను నోడల్ ఏజెన్సీగా నియమించి, ప్రభుత్వ గ్యారంటీతో రుణాలు ఇప్పించి యూరియా, ఎరువుల సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన యూరియాలో ఎప్రిల్ మాసంలో 0.48 లక్షల మెట్రిక్ టన్నులు, మే మాసంలో 0.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్కువగా సరఫరా చేయడం జరిగింది. ఈ రెండు నెలలలో రాష్ట్రానికి మొత్తం 1.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోత ఏర్పడింది.నెలవారి కేటాయింపుల వివరాలు :నెల కేటాయింపులు ఎం టీ లలో) సరఫరా ఎంటి లలో కోత ఎంటీ లలో ఎప్రిల్

1.70 1.22 (-)0.48,మే

1.60 0.94 (-)0.66

జూన్ 1.70 0.03 (ఇప్పటివరకు),మే వరకు కేటాయించిన 3.30 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 2.16 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయింది. మిగతా 1.14 లక్షల మెట్రిక్ టన్నులకు కూడా జూన్ కేటాయింపులతో కలిపి సరఫరా చేయాల్సిందిగా ఇదివరకే మంత్రివర్యులు కేంద్రాన్ని అభ్యర్థించడం జరిగింది. ఇదే విషయాన్ని గుర్తుచేస్తు గత నెల 19వ తారీఖున వ్యవసాయశాఖ అదనపు సంచాలకులను ఢిల్లీకి పంపడం జరిగింది. అదే విషయాన్ని జూన్ లో కంపెనీల వారీ కేటాయింపులు జరిపేటప్పుడు తిరిగి మళ్లీ మే26 నాడు కోరడమైనది.ఆ సందర్భంగా గత రెండు నెలల కేటాయింపులలో ఎక్కువభాగం ఇంపోర్టెడ్ యూరియా కేటాయింపుల మీద ఆధారపడటం వలన, ఆ రాకపోవడం వలన సమస్య తలెత్తిందని గమనించి, జూన్ మాసంలో సింహభాగం దేశియంగా ఉత్పత్తి అయ్యే యూరియా నుండి సరఫరా చేయవల్సిందిగా మంత్రిగారు అభ్యర్థించారు. అయినప్పటికి, కేంద్ర ప్రభుత్వం జూన్ నెలకు రాష్ట్రానికి కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నులలో 37 శాతం దేశీయ కంపెనీల నుండి 67 శాతం ఇంపోర్టెడ్ యూరియా నుండి కేటాయించడం జరిగింది. అంతేకాకుండా గత రెండు నెలల కేటాయింపులలో తక్కువగా సరఫరా చేసిన 1.14 లక్షల మెట్రిక్ టన్నుల విషయంలో కేంద్రం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో గౌరవ మంత్రివర్యులు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గారిని రెండు మూడు రోజులలో ఢిల్లీకి వెళ్లి సంబంధిత అధికారులను కలిసి సమస్య పరిష్కారం దిశగా విజప్తి చేయాలని ఆదేశించడం జరిగింది.నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడం, ఖరీఫ్ సీజన్ ముందుగానే ఆరంభమయ్యే ప్రస్తుత పరిస్థితులలో జూన్ వరకు కేంద్రం కేటాయించిన యూరియా మొత్తాన్ని నిర్ణిత సమయంలో రాష్ట్రానికి సరఫరా చేసే విధంగా చూడాలని మంత్రి కేంద్రాన్ని మూడవ సారి లేఖ ద్వారా విజప్తి చేయడం జరిగింది.

### సీసీ కెమెరాల ఏర్పాటుతో స్మార్ట్ అండ్ సేఫ్ కాలనీగా

# గోదావరి హోమ్స్ తీర్చిదిద్దాం

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్- జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ కాలనీలో సుమారు నాలుగు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ప్రారంభించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత మరింత పటిష్టమవుతుందన్నారు. గతంలో ఎస్. ఎన్.డి.పి నిధుల ద్వారా గోదావరి హోమ్స్ నందు మురుగు నీరు ప్రవాహ సమస్యను పరిష్కరించగలిగామని, రానున్న రోజుల్లో గోదావరి హోమ్స్ కాలనీలోని పార్కుతో పాటు సీసీ రోడ్డు పనులను చేపట్టి కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి కె.రామా చారి, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శేఖర్, ఎల్లా గౌడ్, రాముడు యాదవ్, శ్రీకాంత్, చక్రవర్తి, శంకర్, విజయ్ హరీష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుమార్, ఆటో బలరాం, మహిళా నాయకురాలు పద్మా, అరుణా రెడ్డి, కృష్ణవేణి, పద్మా, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ బీసీ నేత తెల్ల హరికృష్ణ





**కూకట్‌పల్లి, జూన్ 4, (నవభూమిప్రతినిధి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఈనాడు ఆఫీస్ సమీపంలో గల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ సభ్యులు జిల్ల జీత్ రావు, జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్, జిల్ల గోపాల్, జిల్ల మధు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, ప్రముఖ జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు పాత్రికేయ మిత్రులు ఇప్ప రాకేష్, దాడే వెంకట్, ముని, గొర్లి శంకర్ రావు, కే మోహన్ రావు తదితరులు కూడా హాజరై అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదం తీసుకున్నారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవార్ల అనుగ్రహం పొందారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో శ్రీ నల్ల పోచమ్మతో పాటు శ్రీ ఎల్లమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహాలను ఘనంగా ప్రతిష్టించడమయ్యింది.

## ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూన్ 4:(నవభూమి ప్రతినిధి).** యోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే అభివృద్ధి మంత్రంగా అందరికీ అందుబాటులో ఉండే ప్రజా నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రతీ రోజు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సమస్యల పరిష్కార దిశగా అధికారులను ఆదేశించడంతో పాటు ఆత్మీయ నేతకు మా ఇంటి ఆహ్వానం అంటూ ప్రజలు అందజేసేఆహ్వానాలనుఅందుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు పలు వినతులు, ఆహ్వానపత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.





### ఆగస్టు 19-22 వరకు జరిగే సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను

# జయప్రదం చేయండి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్‌లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ కమిటీ ఏర్పాటు
- మహాసభల సందర్భంగా ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమాలు నిర్వహిద్దాం
- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కూనంనేని సాంబశివరావు



**కుత్బుల్లాపూర్ - జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని (మహారాజ గార్డెన్)లో 2025, ఆగస్టు 19-22 వరకు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘ సమావేశానికి సాంబశివరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఆతిధ్యం ఇచ్చిన సీపీఐ మేడ్చల్ జిల్లా సమితికి వారు అభినందనలు తెలిపారు. కుత్బుల్లాపూర్ లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు జాతీయ నేతలు, అన్ని జిల్లాల నుండి దాదాపు 1000 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై, చర్చలు జరిపి తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందన్నారు. అందుకే రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజల వద్దకు కరపత్రాలను పంచి, మహాసభల విజయవంతానికి హార్ధిక, ఆర్ధిక సహాయ సహకారాలు తీసుకొని, ప్రజలను భాగస్వామ్యం చేయాలని వారు పిలుపునిచ్చారు అదే విధంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు. కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని, కానీ దేశంలోని పౌరులు అమాయక ఆధీవాసీలను హహనం చేయడం అప్రజాస్వామికమన్నారు. యుద్ధాన్ని అపానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతున్న మాటలు వింటే , మన దేశ ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్ కు దేశాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. భారత దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టిన మోదీకి దేశ ప్రధానిగా కొనసాగే నైతికత లేదని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ అంటే పార్టీ నూతనోత్సాహంకు, పార్టీ ఎదుగుదలకు తార్కాణం అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ. యూసుఫ్, సీపీఐ మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. నర్సింహా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ. సాయిలు గౌడ్,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమామహేష్, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, జీ. దామోదర్ రెడ్డి, జే. లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. స్వామి, హరినాధ్ రావు, ఎస్. శంకర్ రావు, శంకర్, టి. సత్య ప్రసాద్, కృష్ణ, లతో పాటు సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు దశరథ్, సహదేవ్, శశిదర్ రెడ్డి, సల్మాన్ బేగ్, యాదయ్య, మాధవి, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, వెంకట్ రెడ్డి, పరమేశ్వర, నాగరాజు, రవి చంద్ర, ప్రమీల, డీజీ. నరేంద్ర ప్రసాద్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా గోవులను తరలిస్తున్న

# వాహనాన్ని అడ్డుకున్న భజరంగ్ దళ్

- గోవధ నిషేధం అక్రమంగా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్ఐ రంజిత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ -జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ ప్రధాన రహదారిపై అక్రమంగా ఆవును తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ యువత దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు వెంటనే స్పందించిన ఎస్ఐ రంజిత్ రెడ్డి పోలీసులను పంపించి శ్రీరంగవరం నుండి జగంపేటకు తరలిస్తున్న ఆవు వున్న వాహనాన్ని తరలిస్తున్నవారిపై కేసు నమోదు చేసి కాపాడిన ఆవును దుందిగల్ పోలీసుల ఆధ్వర్యంలో గాజులరామారం పరిధి మహాదేవపురంలోని గోశాలలో అప్పుజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రంజిత్ రెడ్డి గోవధ నిషిద్ధమని తెలిసినా కొందరు అక్రమంగా గోవులను తరలించి గోవదకు పాల్పడుతున్నరని వారిపై ఖచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

గోవధకు తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకొని సమాచారం అందించిన గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ సంఘ యువతను ఎస్ఐ రంజిత్ రెడ్డి అభినందించారు .ఈ కార్యక్రమంలో గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ యువకులు చిన్నా ముదిరాజ్ , శ్రావణ్ , నితీష్ , నవీన్ , వర్ధన్ , విష్ణు , కళ్యాణ్ , మహేష్ , చింటూ , వంశీ , బన్నీ , దుందిగల్ చిన్న , దుండిగల్ మనీ యాదవ్ , పలువురు యువత పాల్గొన్నారు.





# శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి బోనాల కార్యక్రమంలో

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్- జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం 128 చింతల డివిజన్లో గల శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొనడం జరిగింది.

# జనతా నగర్‌లో ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, జూన్ 4, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి నియోజక వర్గంలోని మూసాపేట జనతా నగర్‌లో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తిపూర్వకంగా కార్యక్రమాన్ని నిర్వహించగా, బండి రమేష్ ఆలయ నిర్వాహకులను అభినందించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రాంత ప్రజలందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్, ఎల్లేష్ యాదవ్, సప్పిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవంలో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- జూన్ 4:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని రోడమేస్త్రి నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి మరియు శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆశీస్సులతో అమ్మవారి ఆశీస్సులు పొందారు..



# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

◆ రేపు క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 4:** ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు.ప్రభుత్వ ఆదాయానికి ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో రెండో రోజు రెవెన్యూ సదస్సులు

◆ పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్,తహసిల్దార్ కె.వెంకారెడ్డి



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం శేరిలింగంపల్లి మండల పరిధిలో రెండవ రోజు రెవెన్యూ సదస్సులు కొనసాగాయి. డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ కె.వెంకా రెడ్డి ఆధ్వర్యంలో దర్గా హుస్సేన్ షావలిలోని రాయదుర్గం వార్డ్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రాయదుర్గం ఖల్సా, రాయదుర్గం నవ్ ఖల్సా, రాయదుర్గం పాన్ మఖ్తా, రాయదుర్గం పైగా, దర్గా హుస్సేన్ షావలి, ఖాజాగూడ రెవెన్యూ గ్రామాలకు సంబంధించి మూడు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సదస్సులో గిర్దావర్ వై.చంద్రారెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.శేరిలింగంపల్లి మండల నాయిబ్




తహసిల్దార్ ఎ.దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ లో గల వార్డ్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మియాపూర్, రామన్నగూడ, మక్త మహబూబ్ పేట్ గ్రామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సదస్సులో గిర్దావర్ ఆర్ల శ్రీను, సీనియర్ అసిస్టెంట్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన పలువురి సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

# శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవంలో కోలన్

**కుత్బుల్లాపూర్- జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో 128 డివిజన్ రోడమేస్త్రి నగర్ లోని శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి మరియు శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు



మరియు యువజన నాయకులు పాల్గొన్నారు

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు







**కుత్బుల్లాపూర్ - జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 100 రోజులు జూన్ 2 నుండి సెప్టెంబర్ 9 తేది వరకు కార్యక్రమం ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు ఇంటింటి తడి పొడి చెత్త అవగాహన కార్యక్రమం, స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ నలాస్ డీసిల్టేషన్ కార్యక్రమం, అనిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం వివిధ వార్డు లలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మునిసిపల్ సిబ్బంది , ఎస్ జీ ఉమెన్స్ ,ఎన్జీఓస్ ఎన్జీ ఓస్ సిటిజన్ పాల్గొని విజయవంతం చేసినారు.

# బండి రమేష్‌ను కలిసిన సీతారామచంద్ర స్వామి దేవస్థాన నూతన కమిటీ

## ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి

**కూకట్‌పల్లి నవభూమి ప్రతినిధి** కూకట్‌పల్లి నియోజకవర్గంలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను ఆయన నూతన కార్యాలయంలో (కైతలాపూర్ రోడ్) కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావును కూడా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్), మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, గొండ్లల రవీందర్ గౌడ్, తీగల కృష్ణారావు, ముసలి బాలరాజ్, గుత్తికొండ వెంకట్రావు, అంకెనపల్లి రమేష్, అరిగే శ్రీనివాస్, చేరుకుల రాజు యాదవ్, తూర్పటి కృష్ణవేణి, ఉప్పల విద్యాకల్పన, భాషిపాక నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందించిన మేడ్చల్ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్





**మేడ్చల్-జూన్4:(నవభూమి ప్రతినిధి)**తూంకుంట మున్సిపాలిటీ, మొగుళ్ళ వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఉత్తర్వుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పట్టాలను లబ్ధిదారులకు అందించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ . ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ వెంకన్నకు ఘనంగా వీడ్కోలు పలికిన పోలీసులు

**కుత్బుల్లాపూర్ - జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** హెడ్ కానిస్టేబుల్ బి వెంకన్న స్వచ్ఛంద పదవి విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికిన పోలీసులు. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ బి వెంకన్న స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడంతో బుధవారం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరసింహ మాట్లాడుతూ వెంకన్న ఇక్కడ పనిచేసినంతకాలం మంచి క్రమశిక్షణతో కలిసిమెలిసి పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు ఎర్ర సత్యం, మహేందర్ రెడ్డి, రాజేష్, అప్పారావు, శిక్షణ సబ్ ఇన్స్పెక్టర్లు శివాని, వినయ్ కుమార్, ఏఎస్ఐ వెంకటరమణ, స్టేషన్ సిబ్బంది సారా నరసింహ, అందే సత్యనారాయణ, దాసు, జావీద్, జాన్, స్నేహ, శివాజీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# గుర్తు తెలియని మృతదేహం లభ్యం




**కుత్బుల్లాపూర్ - జూన్ 4:(నవభూమి ప్రతినిధి)** పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ కాలనీలోని, రెడ్డిస్ ల్యాబ్ గోడ పక్కన గల నిర్మానుశ్య ప్రాంతంలో ఒక బ్యాగు ఉండి, దాని నుండి దుర్వాసన వస్తుందని సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు వచ్చి చూడగా బ్యాగులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉండి, ఆమె వయస్సు 25నుండి35సంవత్సరాలుగా ఉండి, మెరూన్ కలర్ పంజాబీ డ్రెస్ వేసుకున్నది.కే సురేష్ కుమార్ ఐపిఎస్, డిసిపి, బాల నగర్ జోన్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు ఏర్పడి మృతురాలి ఆచూకీ హత్య చేసిన వారి వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతున్నది. మృతురాలి ఆచూకీ తెలిసినవారు బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలనీ కోరారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా,జూన్4,(నవభూమిన్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారికి వికారాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంతా నా ఇష్టం.. అంటున్న అక్రమ నిర్మాణ యజమాని..?

**కాప్రా,జూన్4,( న్యూస్):** కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని బి ఎన్ రెడ్డి నగర్ కాలనీ లో అక్రమ షెడ్లు నిర్మాణాలు.. అక్రమ నిర్మాణాలకు పెట్టింది పేరు. కాప్రా మున్సిపల్ లోని టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లో తమ ఇష్టానుసారంగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేస్తున్న ఒక నిర్మాణదారుడు.. ఎన్నిసారు పిర్యాదులు అందినా నాకేంటి..? నేను ఇంతే అవును ఇది నా ఇష్టం. అనే రీతిలో అక్రమ షెడ్లు నిర్మాణాలు చేస్తున్నాడు. దీని వెనుక టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలు చైన్ మెయిన్లు సహకారంతో అక్రమ షెడ్లు నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారా..? ఐతే వివరాల్లోకి వెళ్తే కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని బి ఎన్ రెడ్డి నగర్ కాలనీలో రాత్రికి రాత్రి ఏలాంటి అనుమతి లేకుండా తన మంత్రదండంతో అక్రమ షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరా.. లేక సెలవుల రోజుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారా..? దీనిపై కాప్రా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ షెడ్లు నిర్మాణాల పై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించక తప్పదనీ స్థానిక ప్రజలు, నాయకులు హెచ్చరిస్తున్నారు.



# కూకట్ పల్లి డ్రగ్స్ కేసులో ఇద్దరు ఏపీ పోలీసులు అరెస్ట్

**కూకట్‌పల్లి, జూన్ 4, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి పోలీసుల అతిపెద్ద డ్రగ్స్ కేసులో కీలకమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. తిరుపతి లోని టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ గుణ శేఖర్ మరియు హెడ్ కానిస్టేబుల్ రామచంద్రను అరెస్ట్ చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ కేసులో కీలకమైన విషయం ఏమిటంటే, గుణశేఖర్‌పై ఎఫీడ్రిన్ డ్రగ్స్ విక్రయానికి సంబంధించి విచారణ జరుగుతుండగా, ఎఫీడ్రిన్‌తో కొకైన్ కలిపి డ్రగ్స్ విక్రయంపై పోలీసులు సమగ్ర పరిశీలన ప్రారంభించారు. గుణశేఖర్‌కు ఈ డ్రగ్స్ సప్లై చేసే వ్యక్తులపై కూడా విచారణ జరుగుతుందనే సమాచారం అందింది. ఇంతకు ముందే, ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదు మంది నిందితులను కస్టడీలోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో పోలీసు శాఖ నిఘా, సమర్థతపై కూడా పలు ప్రశ్నలు లేవనెత్తబడుతున్నాయి.

## ముత్యాల అమ్మవారి బోనాల ఉత్సవాల్లో బీజేపీ నాయకులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, శేషగిరి





**కుత్బుల్లాపూర్ - జూన్ 4: (నవభూమి ప్రతినిధి):** నియోజక వర్గం పరిధిలో రోడా మేస్త్రి నగర్ శ్రీశ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి శ్రీ వీరభద్ర స్వామి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి మందిరంలో బోనాలు మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి డివిజన్ అధ్యక్షులు సాయినేత నరేష్ ఆలయ కమిటీ సభ్యులు రాజు కృష్ణ అంజి మర స్వామి కుమార్ సురేష్ స్వామరాజ్ చిన్న స్వామి నవీన్ ఆనంద్ మురుగేష్ వీరేశం మున్నా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చిన్నస్వామి స్టేడియంలో దుర్ఘటనపై ఎంపీ వద్దిరాజు విచారం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 4:** బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో 11మంది తమ నిండు ప్రాణాలు కోల్పోవడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఐపీఎల్ ఫైనల్ మ్యాచులో రాయల్ ఛాలెంజ్ బెంగుళూరు (ఆర్సీబీ)జట్టు విజయం సాధించిన సందర్భంగా ర్యాలీ తీస్తుండగా తొక్కిసలాట చోటు చేసుకోవడం, భద్రతా సిబ్బంది క్రికెట్ అభిమానులను అదుపు చేయలేకపోవడంతో 11మంది మృత్యువాత పడడం దురదృష్టకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తొక్కిసలాటలో గాయపడిన వారికి సత్వరమే మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపంతో పాటు ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## జీవావరణానికి మరణశాసనం రాస్తున్న
# ప్లాస్టిక్ భూతాన్ని తరమాలి

## ■ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా జూన్ 5వ తేదీన "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" జరుపుకుంటున్నాము.

ఈ ఏడాది అంశం: 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం' అదే ఆంగ్లంలోనైతే "ఎండింగ్ గ్లోబల్ ప్లాస్టిక్ పొల్యూషన్" అంటారు.

ఈ 2025వ సంవత్సరంలో జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని దక్షిణ కొరియాలో అధికారికంగా నిర్వహిస్తున్నారు. 1972లో అంటే 53 ఏండ్ల కిందట స్టాక్ హెూమ్ నగర సమావేశం లో ప్రతి సంవత్సరం జూన్ 5వ తారీఖును పర్యావరణ దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రకటించింది. 1973 సంవత్సరం నుండి క్రమం తప్పకుండా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము.

ప్రతి ఏటా ఈ విశిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన ప్రపంచ అవగాహనను పెంచడానికి కొన్ని చర్యలు చేపడుతున్నారు. ఇది యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం యూనియన్ ద్వారా నడపబడుతుంది. ఈ జూన్ 5వ తేదీ నాడే మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం ప్రారంభించబడింది. ఈ వేడుకలు జూన్ 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు ప్రతి సంవత్సరం జరుగుతాయి. భారత భారీ విద్యుత్ పరిశ్రమ (బి.హెచ్.ఇ.ఎల్) వంటి మహారత్న కర్మాగారాల్లో ఏకంగా నెల రోజుల పాటు అనగా జూన్ 5వ తేదీ నుండి జులై 4 వరకు వ్యాసరచన, వకృత్వం, క్విజ్, ప్రతిజ్ఞ, వివిధ అవగాహన సదస్సులు, పర్యావరణానికి సంబంధించిన ప్రకృతిసహిత, కాలుష్యరహిత అంశాలపై మాసోత్సవ వేడుకలు జరుగుతాయి.

ఈ సంవత్సరం థీమ్ అయిన 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం'పై తెలుసుకొని తెలివితో మసలుకోవాల్సిన బాధ్యత మనందరి భుజస్కందాలపై ఎంతైనా ఉన్నది. ఎందుకంటే పర్యావరణానికి పెనుప్రమాదంగా పరిణమించి, జీవావరణానికి నిశ్శబ్దంగా మరణశాసనం రాస్తున్న ప్లాస్టిక్ భూతం ఏటికేడు భయానకంగా తయారైయింది. పట్టుమని పాతికేండ్ల కింద పుట్టిన ఈ ప్లాస్టిక్ భూతం ప్రపంచవ్యాప్తంగా మానవాళి జీవనంలో అంతర్భాగమై పంచభూతాలపై విష ప్రభావం చూపుతుంది. కనుక ప్లాస్టిక్ కాలుష్యం అంతం చేయడమే లక్ష్యంగా 2022 మార్చిలో జరిగిన యు.ఎన్. ఎన్విరాన్మెంటల్ అసెంబ్లీ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల ముప్పు చాలా ఎక్కువుందని అంచనా వేశారు.

అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా ఈ 2025 సంవత్సరానికి 516 మిలియన్ టన్నుల ప్లాస్టిక్



డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు

వాడకానికి కావాల్సి వస్తుంది. పైగా ప్లాస్టిక్ అరిగినా, కరిగినా వచ్చే కాలుష్య కారకాలు అత్యంత ప్రమాదకరం కాబట్టి ప్రత్యామ్నాయాలు చూపిస్తూ ప్రపంచవ్యాప్తంగా దీని వాడకంను నిషేధించాలని నిర్ణయించారు.

కనుక 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దామని' ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిన బూనుదాం.. ప్రతిజ్ఞ చేద్దాం..

"ప్లాస్టిక్ వాడకం వద్దు - పర్యావరణానికది ముప్పు"

**డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు,**
బి.హెచ్.ఇ.ఎల్., హెచ్.యస్.సి.
రామచంద్రాపురం, హైదరాబాద్.

# పర్యావరణ పరిరక్షణకు కదలిన విద్యార్థులు

## లోటస్ ల్యాప్ స్కూల్లో అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో "పర్యావరణ పరిరక్షణ కోసం ఒక అడుగేద్దాం" అనే కార్యక్రమం ఉత్సాహ భరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్, లోటస్ ల్యాప్ విద్యా సంస్థ, వృక్షధామం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించాయి.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ సతీమణి సృజన మాట్లాడుతూ -

పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గాలి, నీరు, ఆహారం అన్నీ కాలుష్యమయమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల్లో పారిశుధ్య లోపం కూడా పర్యావరణ సమస్యకు కారణమవుతోందని పేర్కొన్నారు. బాధ్యతతో ముందుకు సాగితేనే భావితరాల రక్షణ సాధ్యమని పేర్కొన్నారు.

డాక్టర్ విజయ భాస్కర్ బొలగం మాట్లాడుతూ

ప్రకృతిపై మానవుల నిర్లక్ష్యం కారణంగానే కోవిడ్-19 లాంటి మహమ్మారులు మనిషిపై విరుచుకుపడుతున్నాయన్నారు. ఇటీవలి కాలంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే ప్రకృతి పరిరక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు.

డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. చెట్లు నరికివేయడం, వాతావరణ మార్పులే మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. తినే ఆహారం కూడా మంచికంటే చెడే ఎక్కువగా మారిందని అన్నారు. మిద్దె తోటలు, స్వయం ఆహార ఉత్పత్తి ద్వారా ఆరోగ్యాన్ని, ప్రకృతిని కాపాడుకోవచ్చని చెప్పారు. ప్రధాని మోదీ 2028లో భారత్‌లో సదస్సు నిర్వహించనున్నారని, అప్పటికి పర్యావరణంపై సమాజంలో చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ అధ్యక్షుడు, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజులో కొంతసమయం ప్రకృతి కోసం కేటాయించాలన్నారు. చెట్టు రక్షణ, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇది ఒక సామూహిక బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రణీత, వృక్షధామం ఇండియా చాప్టర్ ఇంచార్జ్, మాట్లాడుతూ విద్యార్థుల దశనుంచి పర్యావరణ స్పృహ కల్పించేందుకు వృక్షధామం కృషి చేస్తోందని చెప్పారు. ఇందుకోసం విద్యా సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. మాధవి సాంఘి, లోటస్ ల్యాప్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అతిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు పలు పర్యావరణ నినాదాలు, పోస్టర్లు ప్రదర్శించారు. "ప్రకృతి కోసం ప్రతిఒక్కరి బాధ్యత" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ప్రకృతి పరిరక్షణపై చైతన్యం కలిగించి, పచ్చదనాన్ని ప్రోత్సహించే అద్భుత వేదికగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు.










